17వ సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,4 ఏప్రిల్ 2024

అదనపు ఐజీగా అశోక్ కుమార్ బాధ్యతలు

ఏలూరు/గుంటూరు,మేజర్న్యూస్ : ఏలూరు ఐజీ జీవీజీ అశోక్ కుమారు గుంటూరు రేంజ్ అదనపు బాధ్యతలు అప్పజెబుతూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కేఎస్ జవహర్రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గుంటూరు ఐజీ జి.పాలరాజును ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీ చేసి, డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఏలూరు ఐజీ అశోక్ కుమార్ అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

చెక్ పోస్టులను పరిశీలించిన
జేసి,రిటర్నింగ్ అధికారి లావణ్య వేణి

పెదపాడు,మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టుల వద్ద పోలీసులు జరుపుతున్న తనిఖీలను జిల్లా జాయింట్ కలెక్టర్,దెందులూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిణి బి.లావణ్య వేణి బుధవారం స్వయంగా పరిశీలించారు. పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్‌ను జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాధీన పరచుకున్న నగదును స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించడం జరుగుతుందన్నారు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎస్సై కె శుభశేకర్, తాసిల్దార్ భావన్నారాయణ,ఎంపిడిఓ తేజ రతన్ పాల్గొన్నారు.

వర్తకులకు
రక్షణ కవచంలా ఉంటా

డిప్యూటీ సీఎం 'కొట్టు'

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: రోడ్డుమార్జిన్లలోవ్యాపారం చేసుకుని జీవించే చిల్లర పండ్ల వర్తకులకు తాను రక్షణ కవచంలా ఉంటానని తాడేపల్లిగూడెం , డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అభయమిచ్చారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్లో బుధవారం జరిగిన చిల్లర పండ్ల వర్తక సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సంఘం అధ్యక్షులు పత్యాల భాస్కరరావు అధ్యక్షత కొట్టు మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితానికి ముందు 25 ఏళ్లు ఇదే మార్కెట్లో ఇదే వ్యాపార రంగంలో తాను ఒక సభ్యుడిగా ఉన్నానన్నారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణకు సెకండ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించానన్నారు. తనపై పోటీ చేస్తున్న ప్రత్యర్థి నేపథ్యం చూడాలని, ఐదేళ్లు మున్సిపల్ చైర్మన్‌గా చేసిన అతను ఏం సాధించాడని కొట్టు ప్రశ్నిం చారు. రౌడీయిజం, గుండాయిజం, సెటిల్మెంట్లు, పేకాట క్లబ్బులు నేపథ్యం కలిగిన వారంతా నేడు ఒకటవుతున్నా రని అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించా రు. తానుండగా అలాంటి అసాంఘిక శక్తుల అరాచకాలు సాగనివ్వనని భరోసా ఇచ్చారు. సత్య హరిశ్చంద్రుడికి కూడా నిజాలు మాట్లాడటం తామే నేర్పినట్లుగా చెప్తున్నారు అన్నారు. తాను వ్యాపారంలో బాగా సంపాదించి ఆర్థికం గా స్థిరపడిన తర్వాతే రాజకీయాలలోకి వచ్చానని తెలియ జేశారు. తాను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, రాజకీయాలు చేస్తూ తనకు సంపాదించుకోవా ల్సిన అవసరం కూడా లేదని మంత్రి కొట్టుస్పష్టంచేశారు. తన ప్రత్యర్థి గతంలో మున్సిపల్ చైర్మన్‌గా ఉండగా అప్పటి జడ్పీ చైర్మన్ తో కుమ్మక్కయ్యి ఇక్కడ ఎమ్మెల్యేతో రోజు గొడవలు పడి తాడేపల్లిగూడెం పరువు తీసేయడమే కాకుండా అభివృద్ధిని అడ్డుకున్న విషయాలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. జగనన్న ఉంటేనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందన్నా రు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా గూడూరి ఉమాబాలను, ఎమ్మెల్యేగా తనను మంచి మెజార్టీతో గెలిపిం చాలని కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.ఈ సమావే శంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర రావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగ రాజు, పెంటపాడు ఎంపీటీసీ రెడ్డి సూరిబాబులు మాట్లాడా రు. ఈ సమావేశంలో ప్రముఖ పండ్ల వ్యాపారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 15వ వార్డు ఇంచార్జ్ మార్నీడి వెంకన్న, చిల్లర పండ్ల వర్తక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రౌతు సోమరాజు, సెక్రటరీ పెచ్చెట్టి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొల్లాటి వెంక టేశ్వరరావు, గంటా అప్పారావు, సేరిసెట్టి శ్రీనివాస్,అల్లంప్రసాదు,అల్లాడి నాని తదితరులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి చిల్లరపండ్లవర్తకులుపెద్దఎత్తునహాజరయ్యారు.

5న టీడీపీలోకి
ఎంపి రఘు రామ కృష్ణం రాజు?

భీమవరం,మేజర్న్యూస్: నరసాపురం పార్లమెంటు సభ్యులు కనుమూరు రఘురామకృష్ణ రాజు నియోజకవర్గ పర్యటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.4 వ తేది గురువారం ఉదయం 9 గం.లకు విజయవాడ నుండి బయలుదేరి తాడేపల్లిగూడెం-యండగండి-గొల్లల కోడేరు మీదగా భీమవరం చేరుకొంటారు. కాగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడునిరఘురామకృష్ణంరాజు బుధవారం విజయవాడలోకలిసిఏకాంత చర్చలు జరిపారు. ఈనెల5వ తేదీ శుక్రవారం పాలకొల్లులో జరిగే ప్రజాగళం సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో రఘురామ కృష్ణంరాజు చేరనున్నట్టు సమాచారం.

కొల్లేరు ప్రజలకు ఎప్పుడూ
అండగా ఉంటాం..ఆశీర్వదించండి

వైసీపీ నేతలు కారుమూరి,సునీల్,దూలం నాగేశ్వరరావు

కైకలూరు, మేజర్న్యూస్ : ఆటపాక గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ నివాసం వద్ద వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు మరియు, స్థానిక ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణలు సంయుక్తంగా బుధవారం కొల్లేరు ప్రజల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొల్లేరు ప్రజల స్థితిగతులను మార్చడానికి ఎన్నో ఉద్యమాలు చేసిన నాయకుడు సైదు గంగరాజు ను ఆదర్శంగా చేసుకుని, కొల్లేరు ప్రజలకు మరింత న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేశారు.ప్రస్తుతఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులుఎల్లప్పుడూమనకు అండు బాటులో ఉంటారని, మన కొల్లేరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి,వారి సమస్యలను పరిష్కరించే విధంగా, కొల్లేరు ప్రజల్లో ఒకరైనటువంటి జయమంగళకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దని, మన కొల్లేరు సమస్యలను మీబిడ్డగా పార్లమెంట్ సాక్షిగా గళం వినిపించేందుకు బీసీ బిడ్డను, ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిన మీ బిడ్డను అందరూ ఆదరించాలని, అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థినాగేశ్వరావు కొల్లేరుకు చేసిన అభివృద్ధి మీకళ్ళముందే కనబడుతుందని.ఈ విషయాన్ని ప్రతిఒక్క కొల్లేరు బిడ్డ గ్రహించాలని తెలియజేశారు. కొల్లేరు ప్రజలకు కేంద్రం నుండి రాష్ట్రం నుండి రావాల్సిన ప్రతి అంశంపై మేము మరింతగా పోరాడుతా మని హామీ ఇస్తున్నామని తెలిపారు. త్రిమూర్తులుగా మేము ముగ్గురం ఎల్లప్పుడూ కొల్లేరు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని, గత ప్రభుత్వంలో కొల్లేరు స్థితిగతులు ప్రస్తుత ప్రభుత్వంలో కొల్లేరు స్థితిగతులను కొల్లేరు బిడ్డలు బేరీజు చేసుకోవాలని,తద్వారా రానున్న ఎన్నికల్లో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వివరించారు.. ఈ కార్యక్రమంలో కొల్లేరు పెద్దలు, నాయకులు, కొల్లేరు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ 'కవురు' సేవలు అవసరం లేదా?

పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా సుమారుగా మూడు సంవత్సరాలు పని చేశారు, ఆయన అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికల సమయంలో ఎలమంచిలి మండలం జడ్పిటిసి గా పోటీ చేసి విజయం సాధించారు, అప్పట్లో పార్టీ వేవ్ ఉండడంతో జడ్పిటిసిగా గెలుపొందారు, అనంతరం ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులుగా అధిష్టానం చైర్మన్గా నియమించింది, అక్కడితో ఆయన రాజకీయ జీవితానికి అభివృద్ధి పథంలో ఎమ్మెల్సీగా ఒక మెట్టు అధిష్టానం అవకాశం కల్పించింది, కవురుశ్రీనివాసు ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు, అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావుప్రచారానికి కవురు శ్రీనివాస్‌ని అధిష్టానం దూరంపెట్టారు,దీనికి గల ఆంతరం గికకారణం నేటికీ తెలియడంలేదనీకొందరు గుసగుసలాడుకుంటున్నారు.

అధిక మెజార్టీతో గెలుస్తాం :చిర్రి బాలరాజు

టి.నరసాపురం,మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో విజయ ధంకా మ్రోగిస్తామని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. టి.నరసాపురం మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ యువత,ఉద్యోగులు, ఉపాధ్యా యులు ,రైతులు మహిళలు కూటమి వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలరాజు నియోజక వర్గానికి ఏమీ చేయలేదన్నారు. బాలరాజు ఓడిపోతానని వచ్చిన సమాచారం మేరకు తన భార్యను ఎన్నికల్లో నిలబెడు తున్నాడని ఆయన తెలిపారు. ఎవరు నిలబడ్డా తన గెలుపు ఖాయమని,గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. ఈకార్యక్రమంలోజనసేననాయకులుఅడపా నాగరాజు, మధ్యాహ్నపు పెంటారావు, జట్లా సత్యనారాయణ, పూనెం ఆదిత్య, మాంద్రు రాంబాబు,నవీన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద కార్‌లో లక్ష సీజ్

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : కారులో రసీదులు లేకుండా తీసుకు వెళుతున్న లక్ష రూపాయలను సీజ్ చేసినట్లు చెక్ పోస్ట్ ఇన్చార్జి టి. నికిల్ మధు తెలిపారు. బుధవారం ఆంధ్ర - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వద్ద తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రాకి కార్ తనిఖీ చేయగాలక్షరూపాయలు తీసుకువ స్తునట్లు గుర్తించి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖిలలో జీలుగుమిల్లి ఎస్ఐ వి చంద్రశేఖర్ ,ఎస్ఇబి ఎస్ఐ శేఖర్ బాబు, ఏఎస్ఐ సోమరాజు, వీఆర్వోలు లాల్ పాషా, రహీం సిబ్బంది సుధాకర్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీలో సీఎం జగన్‌ది రాజకీయ కుట్ర

- సచివాలయాలకు అరకొర నిధులు జమ : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు, మేజర్న్యూస్: వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలకు పెన్షన్ సొమ్ము పంపిణీలో సీఎం జగన్ రాజకీయ లబ్ధి కుట్రకు పాల్పడుతున్నాడని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆరోపించారు .వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్ సొమ్ము సచివాలయాలకు అరకొరగా నిధులు జమ కావడం పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన బుధవారం పాలకొల్లు పురపాలక సంఘ పరిధిలోని సచివాలయాలను సందర్శించారు. ఆయా పరిధిలో ఎంతమంది పెన్షన్ దారులు ఉన్నారు... ఎంత సొమ్ము వచ్చింది అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులు దివ్యాంగులు వితంతువులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలే గాని సచివాలయాల్లో ఇవ్వడం ఏమిటంటూ ప్రశ్నించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలకు పెన్షన్ సొమ్ము పంపిణీ వ్యవహారంలో సీఎం జగన్ చెప్పేదొకటి క్షేత్రస్థాయిలో చేసేది మరొకటన్నారు. మూడో తేదీ మధ్యాహ్నం నాలుగు గంటలు సమయానికి 10 శాతం నిధులు మాత్రమే సచివాలయాల్లో జమ అయినట్లుగా ఆన్లైన్ ద్వారా తెలుస్తుందన్నారు. పాలకొల్లు పురపాలక సంఘంలో 6043 మందికి పెన్షన్లకు కోటి 80 లక్షలు అవసరం కాగా 23 లక్షలు మాత్రమే వచ్చాయన్నారు.మంగళవారం బాండులు వేలంలో నాలుగు కోట్ల అప్పు దొరకడంతో ఈ మాత్రం కొద్ది సొమ్ము జమ అయ్యింది. లేకపోతే ఇది లేదన్నారు. ఉదాహరణకు పాలకొల్లు పట్టణంలోని ఆరోవ సచివాలయానికి 14 లక్షలు రావాల్సి ఉండగా 9వేలు మాత్రమే వచ్చినట్లు ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.ప్రభుత్వం వద్ద పెన్షన్ సొమ్ము పంపిణీకి నిధులు లేనందు వల్లే జాప్యం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వద్ద నిధులు ఉంటే ఒకటో తారీఖున పెన్షన్ సొమ్ము పంపిణీకి 31 తేదీకల్లా సచివాలయాలకు వచ్చి ఉండేదన్నారు. జగన్ పెన్షన్ సొమ్ము, పథకాల సొమ్ము కలిపి 22 వేల కోట్లు దొడ్డి దారిలో సొంత కాంట్రాక్టర్లకు దోచి పెట్టాడని ఆరోపించారు.వృద్ధులు, దివ్యాంగులు మహిళలకు 42 డిగ్రీల ఉష్ణోగ్రతలో సచివాలయాల వద్ద పంపిణీ చేస్తే వడదెబ్బ తగిలితే ప్రతిపక్షాలపై నెట్టాలనే దురుద్దేశమని పేర్కొన్నారు. రాబోయే టీడీపీ జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో వచ్చే జులై ఒకటో తేదీ నుంచి వృద్ధులు, వితంతువులకు క్ట్ పెంచిన రూ 4వేలు, దివ్యాంగులకు 5వేలు ఇంటింటికి పంపిణీ చేసే బాధ్యత మాదని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి తెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నీటి వినియోగం
నివారణకు కమిటీలు

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్ న్యూస్ : ప్రకాశం బ్యారేజీ నుంచి గురువారం నీరు విడుదలవుతున్న దృష్ట్యా తాగు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇతర అవసరాలకు అక్రమ నీటి వినియోగాన్నినివారించడానికి జిల్లా, డివిజనల్, మండల, గ్రామ సచివాలయ స్థాయి బృందాలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.హీట్ వేవ్ సీజన్ దృష్టిలో వుంచుకుని ప్రజల భద్రత,ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఈ ఉత్తర్వులు జారీ చేసారు.మంచినీటి కాలువల నుంచి ప్రైవేటు చేపల, రొయ్యల చెరువులకు అక్రమంగా నీటిని వినియోగించకుండా పర్యవేక్షణకు ఈ బృందాలను ఏర్పాటు చేశారు,జిల్లాస్థాయిలో డిఆర్ఓ చైర్మన్ గా ఆర్ ధబ్ల్యూ ఎస్ ఎస్ ఈ ,అదనపు ఎస్పీ ,మత్స్య శాఖ జెడి ,జిల్లా పంచాయతీ అధికారి ,ఇరిగేషన్ ఎస్ ఈ లతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయగా డివిజన్ స్థాయిలో ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ,ఆర్డిఓ,డి.ఎస్.పి, ఇరిగేషన్ డిఈ, మత్స్య శాఖ ఏడి, డిఎల్డిఓ లను నియమించారు.అదేవిధంగా మండలస్థాయిలో ఎంపీడీవో ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ,తహసిల్దార్ ,ఎస్హెచ్ఓ ,ఇరిగేషన్ ఏఈ ఈ బృందంలో వుంటారు.గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో వీఆర్వో,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,మహిళా పోలీసు, గ్రామ మత్స్య అసిస్టెంట్ ఉంటారు.

అచ్చెన్నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ పరామర్శించారు. ఇటీవల అచ్చెన్నాయుడు తల్లి కళావతమ్మ అకాల మరణం చెందారు దీంతో పితాని సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ గ్రామంలో కింజరపు అచ్చెన్నాయుడు గారి తల్లి కళావతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులు పార్లమెంట్ సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుఅచ్చెన్నాయుడు, పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎర్రమనాయుడు, అచ్చన్న నాయుడు, మనుమడు రామ్మోహన్ నాయుడు ను వెన్నుతట్టి ప్రోత్సహించిన కళవతమ్మ అకాల మరణం చెందడం వారి కుటుంబ సభ్యుల తో పాటు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కలసివేసిందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. కళావతమ్మ ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో పితాని సత్యనారాయణ వెంట బూరుగుపల్లి రాఘవులు, గణపతి నీటి రామ్మోహన్ రావు(రాంబాబు) నివాళు లర్పించిన వారిలో ఉన్నారు .

పెయిడ్ న్యూస్‌కు
నోడల్ అధికారుల అనుమతులు తప్పనిసరి

-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

భీమవరం,మేజర్న్యూస్ : వివిధ టీవీ ఛానల్స్‌లో రాజకీయ పార్టీలకు సంబంధించి ప్రకటనలు, సమావేశా లు, ర్యాలీలను క్షుణంగా పరిశీలిం చడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు సార్వత్రిక ఎన్నికలు 2024లోబాగంగాఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి జిల్లాకు సంబంధించి వివిధ రకాల టివి చానల్స్‌లో ప్రసారమయ్యే ప్రకటనల నిమిత్తం ముందస్తుగా ఎంసిఎంసి కమిటీ ఆమోదం పొందాలన్నారు.పెయిడ్ న్యూస్‌కుసంబంధించిమీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ఆధ్వర్యంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు,సిబ్బందిక్షుణ్ణంగాపరిశీలించడం జరుగు చున్నదన్నారు.జిల్లాకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రచారాలు,ప్రకటనలు నిమిత్తం నిర్ణిత ఫార్మట్‌లో తేదీ,సమయం,ఏ ఛానల్,ఏ పార్టీ వంటి వివరాలను తయారు చేసి యంసియంసి కమిటీ నోడల్ అధికారికి అందజేయాలన్నారు. కమిటీ పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగు తుందన్నారు.

ఏలూరు జిల్లాలో రాత్రి 8.00
గంటల వరకు 49 శాతం పెన్షన్ పంపిణీ

ఏలూరు,మేజర్న్యూస్: జిల్లాలో 2,70,804 లబ్దిదారులకు గాను బుదవారం రాత్రి 8.00 గంటల వరకు1,31,018మందికి సామా జిక పెన్షన్లు పంపిణీ జరిగింది. పెన్షన్ పంపిణీలో తొలిరోజు రాత్రి 8.00 గంటల సమయానికి ఏలూరు జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచింది.పెన్షన్ పంపిణీ నిమిత్తం రూ.80.92 కోట్లు విడుదల కాగా ఇంతవరకు రూ.39.64 కోట్లు పంపిణీ చేశారు.

సామాజిక పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు జిల్లాలో బుదవారం మధ్యానం నుంచి సామాజిక పెన్షన్ పంపిణీకి అన్నీ ఏర్పాట్లు చేశామని జడ్పీ సీఈవో కె. సుబ్బా రావు తెలిపారు. ఇప్పటికే బ్యాంకుల నుంచి నగదు తీసుకొనే ప్రక్రియ ప్రారంభమైంది. బుదవారం పెదపాడు ఎస్‌బిఐ బ్యాంక్‌ను ఆయన సందర్శించి సచివాలయలకు పెన్షన్ నగదు బట్వాడాను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వారీ ఆదేశాలతో సచివాలయాల వద్ద షామియానాలు, తాగునీరు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి ఇబ్బందీ లేకుండా మధ్యాహ్నం నుంచి పెన్షన్ పంపిణీకి సంబంధిత అధికారులతో సమన్వయం చేయడం జరిగిందన్నారు.

10 మంది తల సేమియా చిన్నారులకు రక్త మార్పిడి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా రక్త మార్పిడి కేంద్రంలో 10మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాధారణంగా తల సేమియా చిన్నారులకు నెలకు 2 నుంచి 3సార్లు రక్తమార్పిడి చేయించుకోవలసి ఉంటుందని,కానీ కొంతమందికి తగినంత హిమోగ్లోబిన్ పెరగటం లేదని అందువలన వారికి తరచుగా రక్త మార్పిడి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం,డాక్టర్ వర ప్రసాదరావు, డాక్టర్ పిఎఆర్ఎస్ శ్రీనివాసరావు,కార్యదర్శి కడియాల కృష్ణారావు,మానవతా సభ్యులు అడుసుమిల్లి నిర్మల,రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మెట్టగూడెం విద్యార్థి
నవోదయకు ఎంపిక

టి.నరసాపురం,మేజర్‌న్యూస్ : టి.నరసాపురం పంచాయతీ పరిధిలో గల మెట్టగూడెం గ్రామానికి చెందిన 5వ తరగతి విద్యార్థి ఓసూరి రామకృష్ణ నవోదయలో 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు విద్యార్థి తండ్రి నాగరాజు బుధవారం తెలిపారు. మెట్టగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి రామకృష్ణ ఇటీవల నవోదయలో 6వ తరగతిలో ప్రవేశానికి పరీక్షరాయగా విడుదలైన ఫలితాల్లో ఎంపికయ్యాడని తెలిపారు. విద్యార్థి రామకృష్ణతో పాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను పలువురు గ్రామస్తులు అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లకు ముందాస్తు చర్యలు

-జిల్లా జాయింటు కలెక్టర్ ఆదేశం

భీమవరం,మేజర్‌న్యూస్ : స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య అధ్యక్షతన బుధవారం ధాన్యం కొనుగోలు పై జిల్లా స్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాలు, వ్యవసాయ, కోపరేటివ్ శాఖ, తూనికల,కొలతలు అధికారుల,జిల్లా రైస్ మిలర్స్ సంఘంతో కలిసి సంయుక్తంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత 2023-24 రబీ సీజన్లో రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. సాధారణరకం క్వింటాకు రూ.2183 గాను,గ్రేడ్-ఎ రకం క్వింటాకు రూ.2203 అందించి, ధాన్యం సేకరణ లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం తరలించడానికి 2,600 వాహనాలను సిద్ధం చేసేమన్నారు. గతంలో జరిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని,సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలును విజయవంతం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సివిల్‌సప్లైజిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు ,డియస్ఓ యన్.సరోజ,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు,జిల్లా కోపరేటివ్ అధికారి యం.నాగరాజు, జిల్లా ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా మేనేజర్ రంజిత్, జిల్లా తూనికుల కొలతల అధికారి వి.వి.నాగరాజు,జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీ రామరాజు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్,సివిల్ సప్లై సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ పరిశీలించిన కమిషనర్

నర్సాపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలోని 15 సచివాలయాల పరిధిలో పెన్షన్లు పంపిణీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వర రావు సచివాలయాలను పరిశీలించి లబ్ధిదారులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.షామియానా, చైర్స్, డ్రింకింగ్ వాటర్, ఓ ఆర్ యస్ పాకెట్స్ పంపిణి కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచారు. మొత్తం 15 అన్ని సచివాలయాలలో 5,806 మంది లబ్ధిదారులు ఉండగా వీరికి Rs.1,74,63,500/ రూపాయలు పంపిణి ప్రారంబించారు.మంచము మీద వున్న వారికీ, 40% దాటి అంగవైకల్యం వున్న వారికీ,రిటైర్డ్ ఆర్మీ వారికీ ఇంటివద్ద పెన్షన్స్ పంపిణికి సిబ్బంది ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

సిఎం గా మళ్లీ జగన్‌ని గెలిపించండి
-వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని పట్టెన్నపాలెం గ్రామంలో విజయ రాజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. 3వ తేదీ వచ్చినా ఇంకా పింఛన్లు రాలేదని వృద్ధులు,వికలాంగులు వివిధ రూపాల్లో పెన్షన్ తీసుకుంటున్న వారంతా విజయరాజు వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా విజయ రాజు మాట్లాడుతూ పేదలంటే పడని చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ బుద్ధి చెప్పాలని,మీబాధలుతీర్చాలంటేజగనన్నకుమాత్రమే సాధ్యమవుతుందని,అందువల్ల ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నా టి.బాబ్జీ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు,ముప్పిడి శ్రీనివాసరావు, నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు రాజుకు సత్కారం

నరసాపురం, మేజర్‌న్యూస్ : స్థానిక కస్తూరిబా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నల్లం రాజు కు విద్యార్థులు బుధవారం సత్కారం చేశారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షల ముగిసినందున ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అనుక్షణం వారి ఉత్తీర్ణతకు కృషి చేసిన గురువును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ సత్య వెంకట శేఖర్, అధ్యక్షులు అశోక్ కుమార్ల పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణతో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చినందుకు రాజు ఎంతో కృషి చేస్తున్నారని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లవరం లంక సర్పంచ్ గొట్టుముక్కల సుజాత రాణి, టైలర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ వి ఎస్ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ హెచ్ఎం మురళీధర దవేజి, రెడ్డి నాయుడు తదితరులు పాల్గొని మాట్లాడారు.

రక్తదానం చేసిన వైయన్ కళాశాల విద్యార్థులు

నర్సాపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌లో 15 మంది వై.యన్ కాలేజ్ విద్యార్థులు రక్తదానం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ యూనిట్ లో 15 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్త దానంచేసారు.40 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు అనగా హిమోగ్లోబిన్ పరీక్ష, రెడ్ బ్లడ్ సేల్స్, వైట్ బ్లడ్ సేల్స్, హెచ్ఐవి పరీక్ష, బిపి పరీక్షలు, హైట్ , బరువు పరీక్షలను ఉచితంగా చేయడం జరిగిందని బ్లడ్ స్టోరేజ్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా.గరీమా తెలియజేశారు.

బ్లడ్ స్టోరేజ్ యూనిట్ లో బ్లడ్ డొనేషన్ రిప్లేస్మెంట్ ఇచ్చినవారికి ఎటువంటి రుసుములు తీసుకోకుండా రక్తము అత్యవసరమైన వారికి ఉచితంగా ఇవ్వబడును అని తెలియజేశారు.అనతరం ఆసుపత్రి ఐసిటిసి మెడికల్ కౌన్సిలర్ జ.జేసు ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది రక్తహీనతను ఎదుర్కొంటున్నారు, దేశంలో రక్తం అవసరత చాలా ఉన్నది, అందువల్ల హిమోగ్లోబిన్ 14 శాతం ఉన్న ప్రతి ఆరోగ్యవంతుడు 3 నెలలకొకసారి రక్త దానం చేయడం మంచిది అని అన్నారు.18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసున్నవారు రక్తదానం చేయవచ్చు. అయితే వారి బరువు 45 కిలోల కంటే ఎక్కువ బరువు ఉన్నవారు మాత్రమే రక్తదానం చేయాలి, 45 కిలోల కంటే తక్కువ బరువు ఉన్నవారు చేయకూడదన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆర్.సుప్రియా ఆర్.ఏం.ఓ డా నళిని ఆఫీసు సూపరింటెండెంట్ డా రామకృష్ణ బ్లడ్ స్టోరేజ్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా.గరీమా ఐసిటిసి మెడికల్ కౌన్సిలర్ జి. జేసు ప్రసాద్ బాబు ల్యాబ్ టెక్నీషియన్ కె. రవి ల్యాబ్ టెక్నీషియన్ సుబ్బలక్ష్మిల్యాబ్ టెక్నీషియన్ వినూత్నశుభ ,ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ ఏం.యేసు పాదం, ల్యాబ్ అటెండెంట్ రవి కుమార్ వైయన్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.జిఎస్.విఎస్.సాయిబాబా వైయన్ కాలేజ్ డీన్ డా.జిఎస్. రామకృష్ణఎన్.ఎస్.ఎస్. పి.ఓ ఎస్.యాకోబ్ ఏలూరు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి వైసిపి జెండాను ఎగరవేద్దం : ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతు తెలిపిన ఏలూరు రూరల్ మండలం ఎస్సీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వం చేయని సంక్షేమాభివృద్ధి సిఎం జగనన్న ఆదుకున్నారని పేర్కొన్న నాయకులు. అందరి మేలు కోసమే వైయస్ఆర్సీపీ పని చేస్తోంది. బుధవారం ఏలూరు రూరల్ చెందిన ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భారీ బైక్ ర్యాలీగా కొండలరావుపాలెం క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి,రాబోయే ఎన్నికల్లో ఆయన్నే భారీ మెజారిటీతో గెలిపిస్తామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. జగనన్న నాయకత్వంలో,ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రజలకు గతంలో ఎన్నడూచూడనిసంక్షేమాభివృద్ధిని అందించారని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు తొలగించి ఐక్యత తెచ్చారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఏలూరు రూరల్ మండల నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ,జగనన్నఆశీస్సులతోఅందరిఅభివృద్ధికి పాటుపడుతున్నానని,ఏసమస్యలువచ్చినాతాను పరిష్కరిస్తానని, ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటానని హామీ ఇస్తూ, మరోసారి దెందులూరు గడ్డ మీద వైయస్ఆర్సీపీ జెండాను ఎగరేద్దామని పిలుపునిచ్చారు.

చంద్రబాబు ఘన కార్యమే అవ్వాతాతల అవస్థలు

పెనుగొండ,మేజర్ న్యూస్:చంద్రబాబు చేసిన ఘనకార్యం వలనే అవ్వాతాతలు నేడు అవస్థలు పడాల్సి వస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. బుధవారం పెనుగొండ మండలం వెంకట్రామ పురం, పెనుగొండలోని మల్లప్ప దిబ్బ, చిన్నంవారి పాలెంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మహిళలు జేజేలు పలికారు. వెంకట్రామపురం ప్రధాన రహదారి నిర్మాణం చేసినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. నాడు నేడుతో వెంకట్రామపురంలో పాఠశాల రూపురేఖలు మార్చారంటూ కితాబు నిచ్చారు. హారతులతోనూ, పూల వర్షంతోనూ స్వాగతం పలికారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాన్ని చూసి చంద్రబాబు, కూటమి నాయకులు ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. దీంతో చంద్రబాబు ఆది నుంచి వలంటీరు వ్యవస్థపై కక్ష గట్టుకొని ఉండడంతో ఎన్నికల నేపథ్యంలో ముందుగానే వలంటీర్లను అడ్డుతప్పించే పన్నాగంలో భాగంగా ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేసారని వివరించారు. దీంతో అవ్వా తాతలకు, వికలాంగులకు ఫించన్ అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మండు వేసవి ఎండలతో సచివాలయంకు వచ్చి ఫించన్ తీసుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఎందరు వృద్దులు ఎండల్లో సొమ్మసిల్లి పడిపోవడంతో పాటు ప్రాణాలు వదలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుట్రలు పన్నే చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. సంక్షేమం ఇంటి వద్దకే నేరుగా రావడానికి సీఎం జగన్‌కు మద్దతు పలకాలని పిలుపు నిచ్చారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ప్యాన్‌కు వేసి మరోసారి విజయాన్ని అందించాలని కోరారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీల్లో రూ.1 లక్ష స్వాధీనం

భీమడోలు,మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకోడ్అమలవుతున్న క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు,నియోజక వర్గ ఎన్నికల అధికారి,ఆర్డీవో ఎన్ఎస్ కె.ఖాజావలి వెల్లడించారు. బుదవారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నిర్వహించిన తనిఖీల్లో లక్ష రూపాయల నగదు గుర్తించి స్వాధీన పరచుకున్నారన్నారు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని హెచ్చరించారు.

మండలంలో 35శాతం పెన్షన్ల పంపిణీ
ఎంపీడీవో రమణారావు

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని 28 గ్రామాల్లో బుధవారం రాత్రి 7 గంటలకు 35% పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు ఎంపీడీవో ఎంవి రమణారావు తెలిపారు. స్థానిక సెక్రటేరియట్లలోలబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో 11, 500 మంది కి పెన్షన్లు ఇవ్వాల్సి ఉండగా, 35 శాతం మందికి ఇచ్చామని,మిగిలినవారికి గురువారం ఉదయం అందజేస్తామన్నారు. వివిధ సెక్రటేరియట్ లలో పంపిణీ తీరును పంచాయతీల విస్తరణ అధికా రి ఆంజనేయ శర్మతో కలిసి ఆయన పరిశీలి చారు.

పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన

పాలకొల్లు, మేజర్ న్యూస్: పాలకొల్లు బస్ స్టాప్ నందు కళాకారులచే ఓటర్లను చైతన్యపరిచే విధంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన సదస్సు లో ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో పాలకొల్లు స్వీప్ నొడల్ ఆఫీసర్, ఎంపీడీవో, యం, అనుపమ, ఈవో పి ఆర్ డి వైభవతి, వివిధ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు,

వైసీపీ నుండి టీడీపిలో పలువురు చేరిక

ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్ :మండల పరిధి నరసింగపాలెం గ్రామ శివారు ఎస్సీ కాలనీకి చెందిన 25 కుటుం బసభ్యులు పావులూరి శ్రీనివాసరరావు, చింతకుంట ప్రకాష్ రావు తదితరుల ఆధ్వర్యంలో బుధవారం నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి కె .పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో ప్రతాప అప్పారావు వారి ఏకపక్ష నిర్ణయాలతో నిరంకుశ వైఖరితో పల్లెల్లో వర్గాలుగా విభజించి కులవైశ్యమ్యాలను సృష్టించి బీసీ ఎస్సీల మధ్య గొడవలు సృష్టించి అక్రమ కేసులు పెట్టడం వల్ల విస్కీ యాసరి మేము తెలుగుదేశం పార్టీలో చేరిన్నట్లు వారి అభిప్రాయాలు తెలిపారు. మేము తెలుగుదేశం పార్టీ పట్ల,గతంలో ఆ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలతో ఆకర్షితులమయ్యామని,రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ పట్ల విధేయతతో పనిచేసి కొలుసు పార్థసారథి గెలుపున కు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నూజివీడు నియోజకవర్గ టీడీపి బీసీ సెల్ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివారరావు,మండల టీడీపి అధ్యక్షుడు మల్లవల్లి కోటేశ్వరరావు,నరసింగంపాలెం గ్రామ టీడీపి నాయకులు చిట్నీని కిషోర్‌బాబు, టీడీపి లో చేరిన పలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్లను అడ్డుపెట్టుకొని వైసీపీ కొత్త డ్రామాలు

పెంటపాడు, మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డి పింఛన్ల రూపంలో కొత్త డ్రామాకు తెర తీసాడని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పల్లెపోరులో భాగంగా పెంటపాడు లో నాలుగోవ రోజు శ్రీనివాస్ టిడిపి జనసేన బిజెపి నాయకులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్, వాలంటీర్లను పింఛన్ల పంపిణీకు దూరంగా ఉంచాలని నిబంధన విధిస్తే దాన్ని రాజకీయం చేశారని, మూడు రోజులైనా పింఛన్ల డబ్బులు పంపించకుండా నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అబ్బా తాతలతో పాటు అభాగ్యులైన దివ్యాంగులను కూడా రోడ్లపైకి రప్పించి తన రాక్షసి క్రీడ మొదలుపెట్టాడని ఆరోపించారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న అభిమానంతో స్థానిక ఎమ్మెల్యేకి ఓట్లు వేస్తే కనీసం పెంటపాడు లో డ్రైనేజీ కూడా నిర్మించలేని పరిస్థితిలో ఈ పాలన దిగజారి పోయిందన్నారు. ఎంతో అభిమానంతో ఓట్లు వేసిన ప్రజలని నీచ స్థితికి స్థానిక ఎమ్మెల్యే దిగజారడం దారుణం అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. పుల్లా బాబి, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, అప్పిరెడ్డి, పాలూరు భాస్కరరావు, సురేష్ మరియు ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వికార్ జనరల్ ఫాదర్ బాలకు సత్కారం

ఏలూరు, మేజర్‌న్యూస్ : ఆర్‌సిఎం ఏలూరుపీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాలను బుధవారం రాత్రి సోమవరపాడు లోని సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ సత్కరించారు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసి వికార్ జనరల్ ఫాదర్ బాల నుంచి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు క్రైస్తవుల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారన్నారు ఈ సందర్భంగా ఫాదర్ బాల కార్పొరేషన్ చైర్మన్ ను ఆశీర్వదించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చెయ్యాలి

పెనుగొండ,మేజర్‌న్యూస్:వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేనతో సమన్వయం చేసుకొని ఆచంట అసెంబ్లీ, నరసాపురం పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డిఅన్నారు.

మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు అధ్యక్షతన ఆచంట మండలం పెదమల్లం గ్రామం లో జరిగిన మండల బిజెపి కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథి గా ప్రసంగించారు. బూత్ స్థాయిలో టిడిపి, బిజెపి కరపత్రాలను ఇంటింటికీ పంచిపెట్టడం, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రచారం చేయడం, తెలుగు దేశం సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేసి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పితాని సత్యనారాయణ గారిని, నరసాపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి భూపతి రాజు శ్రీ నివాస్ వర్మ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి మండల బిజెపి కార్యకర్తలు ప్రణాళికా బద్ధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీర్ కొత్త భాస్కర నాగ భూషణం, జిల్లా నాయకులు హరిశివరామక్రష్ణ, రామిశెట్టి రామచంద్ర రావు, దమ్మా రాంబాబు, బోడపాటి నాగ మసేన్ రావు, వేంద్ర సిద్దయ్య, కాసుల సాయి, అందే బసవ గణపతి, కోమటి సుబ్రహ్మణ్యం, చదలవాడ శేఖర్ బాబు, మానేపల్లి దుర్గా రావు, బందా సతీష్ కుమార్, అడ్డాల శ్రీనివాస్, కాజ సర్వేశ్వరరావు, జక్కంశెట్టి కోట్లమ్మ, గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో సుడిగాలి పర్యటన చేసిన శ్రీనివాస్ వర్మ

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: నరసాపురం పార్లమెంట్‌కు కూటమి అభ్యర్థి గా చేస్తున్న శ్రీనివాస్ వర్మ తాడేపల్లిగూడెంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగాబిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోటభీమశంకర్ నివాసానికి వెళ్లి తదనంతరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జిని కలిశారు. ఈ క్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంధం సతీష్ పోతుల అన్నవరం దాసరి అప్పన్న పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.